వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలి

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి: వై ఏపీ నీడ్స్ జగన్ అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లి, మళ్లీ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య,అన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని సచివాలయ కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో జగనన్న సైన్యం యాప్‌పై అవగాహన కల్పించారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవసరం మరలా 2024 ఎన్నికల తర్వాత ఎందుకు ఉంది? వలంటీర్లను గ్రామ, వార్డు పరిధిలో కలుపుకుని పోతూ, ప్రజలకు వైఎస్సార్‌సీపీపై నమ్మకం కలిగించేందుకు దోహదపడే అంశాలను వివరించారు. అదే విధంగా వై డోంట్ నీడ్ చంద్రబాబు నాయుడు అనేందుకు అవసరమైన గత పాలనలోని తెదేపా అధినేత ఇచ్చిన హామీలు, పథకాల అమలులో వైఫలం, కరువు కాటకాలు వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. అలానే ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం జగన్ ఏటా రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ కుల, మత, పార్టీలకు అతీతంగా పథకాలు అందించారన్నారు. ముఖ్యమంత్రి అవసరం రాష్ట్రానికి ఉందన్న భరోసాను కల్పించేందుకు అవసరమైన అంశాలపై వివరించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మీపై ఉందని పైలా తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, సమావేశానికి హాజరైన సచివాలయ కన్వీనర్లు

ప్రాణ వాయువును పెంపొందించుకుందాం

తాడిపత్రి: ప్రతి ఒక్కరం మొక్కలను నాటుదాం వాటి ద్వారా ప్రాణ వాయువును పెంపొందించుకుందామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సోమవారం నా భూమి - నా దేశం నినాదంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక ఉన్న మున్సిపల్ మైదానంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్యతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూతాపాన్ని తగ్గించడంలో వృక్షాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. అలాగే ప్రకృతి కాలానుగుణంగా నడిచేందుకు మొక్కలను విరివిగా నాటాలని పిలుపునిచ్చారు. అడవుల నరికివేతతో పాటు, నివాసాల ఏర్పాటుకు ఉన్న చెట్లను కూడా తొలగిస్తున్నారన్నారు. దీంతో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోందన్నారు. మనం పీల్చే ప్రాణవాయువుకు సైతం భవిష్యత్తులో కొరత ఏర్పడనుందని తెలిపారు. అందుకు అనుగుణంగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రంగారావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య

'పీఎం స్వానిధి' రుణాలు వినియోగించుకోండి

గుంతకల్లుటౌన్: వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పీఎం స్వానిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. వ్యాపారుల అభివృద్ధికి బ్యాంకుల ద్వారా మొదటిసారి రూ.10 వేలు రుణాలు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. వీరికి 7 శాతం వడ్డీ రాయితీ లబ్ధి చేకూరుతుందని తెలిపారు. అలాగే నగదు రహిత లావాదేవీలు జరిపినప్పుడు నెలకు రూ.100 క్యాష్‌బ్యాక్ సదరు చిరువ్యాపారి ఖాతాకు జమ అవుతుందని పేర్కొన్నారు. పీఎం ఆత్మనిర్భర్ నిధి, పీఎం స్వనిధి పథకాల సమాచారం కోసం మెప్మా విభాగం అధికారులను సంప్రదించాలని చేశారు.

ఫుడ్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా జెడ్పీటీసీ భాస్కర్



బుక్కరాయసముద్రం: జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ (ఫుడ్ అడ్వైజరీ) మెంబర్‌గా జెడ్పీటీసీ భాస్కర్‌ను నియమించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గౌతమి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ ఉత్తర్వులు అందజేశారు. ఈ కమిటీ చైర్‌పర్సన్‌గా జిల్లా కలెక్టర్ గౌతమి, కో-చైర్‌పర్సన్‌గా జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైస్ చైర్మన్‌గా జాయింట్ కలెక్టర్, సభ్యులుగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, నలుగురు జెడ్పీటీసీ సభ్యులు ఉంటారు.

క్లుప్తంగా

ప్రాధాన్యత గల పనులను గుర్తించండి



పనులపై ఆరా తీస్తున్న వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, కమిషనర్ మల్లికార్జున

గుంతకల్లుటౌన్: పట్టణంలోని 24, 25వ వార్డుల్లో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల విజ్ఞప్తుల మేరకు అత్యవసరమైన ప్రాధాన్యత పనులను గుర్తించాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆయా వార్డుల్లో పర్యటించారు. ప్రాధాన్యత గల పనులను నిర్దీత వ్యవధిలోగా పూర్తి చేయించాలని ఆదేశించారు.రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు తదితర అత్యంత ఆవశ్యకత కలిగిన పనులను వెంటనే చేయించాలన్నారు. మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు ఫ్లయింగ్ మాబు, డీఈ రామ్మూర్తి, ఏఈ శ్రీకాంత్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి



చిట్టూరులో ఈ-క్రాప్ నమోదుపై అవగాహన కల్పిస్తున్న రిలయన్స్ ఫౌండేషన్ సభ్యులు

పెద్దవడుగూరు: రైతులు తాము సాగు చేసిన పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని అగ్రికల్చర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి, రిలయన్స్ ఫౌండేషన్ సభ్యులు గిరిబాబు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చిట్టూరు గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ-క్రాప్ నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ-క్రాప్ నమోదు ద్వారా పంటలు దెబ్బతిన్న సమయంలో ఇన్సూరెన్స్ అందుతుందన్నారు. పంట నమోదు చేయించుకోకపోతే రైతులు తీవ్రంగా నష్ట పోతారన్నారు.

మండలాభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న ఎంపీపీ బొంబాయి ఉమాదేవి

యాడికి: అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో మండలాభివృద్ధికి కృషి చేద్దామని ఎంపీపీ బొంబాయి ఉమాదేవి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ బొంబాయి ఉమాదేవి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని తెలిపారు. తహసీల్దార్ అలెగ్జాండర్ మాట్లాడుతూ.. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టేలా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలన్నారు. ఎంపీడీఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. మండల సర్వసభ్య సమావేశానికి అధికారులంతా తప్పక హాజరు కావాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు హసీనాబేగం, చెన్నప్ప, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

స్పందనకు ఐదు వినతులు



పామిడి: అర్జీ అందజేస్తున్న ప్రిన్సిపాల్ సుభద్రమ్మ

యల్లనూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి ఐదు వినతులు వచ్చినట్లు తహసీల్దార్ సుమతి తెలిపారు. భూమి వివరాలు ఆన్‌లైన్ నమోదుకు మూడు, రస్తా విషయంలో ఒక్క అర్జీ, సర్వే కొలతల కోసం ఒక్క అర్జీ వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 పరమేశ్వరరెడ్డి, ఐకేపీ ముత్యాలప్ప, సూపర్‌వైజర్ హాజీవలి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజామణి తదితరులు పాల్గొన్నారు.

పామిడి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థల ఆక్రమణ, సత్యసాయి వాటర్ లీకేజీ సమస్యను పరిష్కరించాలంటూ ప్రిన్సిపాల్ సుభద్రమ్మ అర్జీ అందజేశారు. అలాగే 90 రోజుల స్కీమ్‌లో ఇంటిపట్టా మంజూరు చేయాలంటూ సంతమార్కెట్ వీధికి చెందిన రహంతుల్లా కోరాడు. తహసీల్దార్ ఆర్‌వీ సునీత బాయి, డిప్యూటీ తహసీల్దార్ జి.లక్ష్మీ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఇమాం, మౌజన్ల ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ

తాడిపత్రి: మండల పరిధిలోని చిన్న పొడమల గ్రామం వద్ద తాడిపత్రి ప్రాంతంలోని ఇమాంలు, మౌజన్లకు ఉచితంగా కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. తొలుత ముస్లిం మతపెద్దలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇన్నేళ్లుగా తాడిపత్రి ప్రాంతంలోని నాయకులు ఇళ్లు లేని మౌజన్లు, ఇమాంలకు ఎలాంటి ఇంటి స్థలాలు కేటాయించలేకపోయారన్నారు. పేదలైన వీరికి సొంత ఇళ్లు లేకపోవడం చాలా బాధించిందన్నారు. అందుకే ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం కేటాయించి, వారికి ఇళ్లు నిర్మించి ఇస్తోందన్నారు. అనంతరం పలువురు మౌజన్లు, ఇమాంలు మాట్లాడుతూ.. గతంలో మమ్మల్ని ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మా గురించి ఆలోచించి, ఇళ్ల స్థలాలు వచ్చేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఇలాంటి నాయకుడు పది కాలాలు చల్లంగా ఉండటంమే కాకుండా మరో మారు ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యేకు పూలమాల వేసి, సన్మానించారు.



ముస్లింలతో కలసి ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థికసాయం

బుక్కరాయసముద్రం: మండల పరిధిలోని జంతలూరు వద్ద ఉన్న ఏపీఎస్పీ 14వ బెటాలియన్‌లో పని చేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ నాగరాజు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం సీసీఎస్ ద్వారా రూ.లక్ష, అలాగే బ్యాచ్ ఉద్యోగులు అందజేసిన రూ.1.10 లక్షలను మృతుడి భార్య రాధకు బెటాలియన్ కమాండెంట్ జగదీష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ నాగేశ్వరప్ప, అసిస్టెంట్ కమాండెంట్ రమఫమూర్తి, డీఎస్పీలు దామోదర్ రావు, రమణమూర్తి, ఏఓ నాగభూషణమ్మ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ లోకేశ్వర నాయుడు, సీసీఎస్ ఇన్‌చార్జి ఆర్ఎస్ఐ సురేష్, ఏఆర్ ఎస్ఐలు రాజు నాయక్, కృష్ణయ్య, బెటాలియన్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న కమాండెంట్ జగదీష్

మండల ఖాజీగా దాదాబాషా



దాదాబాషాను అభినందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు: మండల ముస్లిం మతపెద్దగా (ఖాజీ సాహెబ్) దాదాబాషా నియమితులయ్యారు. సోమవారం ఆయన తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దాదాసాహెమ్‌ను ఎమ్మెల్యే దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వలీ బాషా, షబ్బీర్ బాషా, మహబూబ్ బాషా, జావీద్ ఖాద్రీ, హయత్ ఖాద్రీ, హాజీవలి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపప్పూరు: మండలంలోని అమ్మలదిన్నె-1, చిక్కేపల్లి-1, చీమలవాగుపల్లి-2 చొప్పున ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ రామకృష్ణ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 24లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం సమీప సచివాలయంలో సంప్రదించాలన్నారు.

27 నుంచి ఐటీఐలో ప్రవేశాలకు కౌన్సెలింగ్

గుంతకల్లుటౌన్: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో ఒకటి, రెండు కౌన్సెలింగ్‌లలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి మూడో విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి.నరేంద్రనాథ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. టెన్త్ పాసైన విద్యార్థినీ, విద్యార్థులు ఈనెల 27వ తేదీలోగా ఐటీఐ.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

యాడికి: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఈనెల 23న ఉదయం 10 గంటలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నంద్యాలకు చెందిన శాంతిరాం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సిబ్బంది వైద్య పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

యాడికి: మండల కేంద్రంలోని కమలపాడు రహదారిలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తన సిబ్బందితో కలసి సోమవారం సాయంత్రం దాడి చేశారు. పేకాట ఆడుతున్న 7 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.39,400 నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేష్, పోలీసులు చాంద్‌బాషా, రామాంజనేయులు, గంగచంద్ర, శ్రీనివాసులు రామాంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిలో 30 పోలీస్ యాక్ట్

తాడిపత్రి: పట్టణంలో శాంతిభద్రతల దృష్ట్యా 30 పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నట్లు డీఎస్పీ సీఎం గంగయ్య తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి యల్లనూర్ రోడ్డు సర్కిల్ వరకు పోలీసులతో కలసి కవాతు నిర్వహించారు. అనంతరం డీఎస్పీ గంగయ్య మాట్లాడుతూ.. పట్టణంలో శాంతిభద్రతలు ఇప్పటి వరకూ అదుపులోనే ఉన్నాయన్నారు. వాటికి భంగం కలగకుండా ఉండేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ఇకపై పట్టణంలో ఎవరైనా ర్యాలీలు, ధర్నాలు, నిరసనలు చేపడితే అందుకు ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా ర్యాలీలు ధర్నాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కవాతులో డీఎస్పీలు సీఎం గంగయ్య, శ్రీనివాసులు, శివారెడ్డి, సీఐలు హమీద్‌ఖాన్, శంకర్‌రెడ్డి, లక్ష్మీకాంతారెడ్డి, తేజమూర్తి, ఎస్సైలు ధరణిబాబు, రాజశేఖర్‌రెడ్డి, తదితరలు, పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.



పట్టణంలో కవాతు చేస్తున్న పోలీసులు

ప్రభుత్వ పథకాలతో ఆర్థిక భరోసా

- గడప గడపకూ మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గార్లదిన్నె: సంక్షేమ పథకాలతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని మర్తాడులో రెండో రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ గడిచిన నాలుగేళ్లలో రూ.1.50 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. ఇంటింటికీ వెళ్లినప్పుడు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనను ప్రజలు మెచ్చుకుంటున్నారని తెలిపారు. పార్టీతో సంబంధం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మరో అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. గ్రామంలో వలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న సాయికిరణ్ అనే యువకుడు బ్రెయిన్‌కు సంబంధించి సమస్యతో బాధపడుతున్నాడని పలువురు తెలిపారు. సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. గ్రామంలో సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, శ్రీనగర్ కాలనీలో వర్షం కురిస్తే నీరు ఇళ్ల ముందు నిలుస్తోందని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. శ్రీనగర్ కాలనీలో వర్షం నీరు మళ్లించేలా ప్రణాళికలు తయారు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అంతకుముందు నా భూమి-నా దేశం కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున, ఎంపీడీఓ తేజోత్స్న, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీపీ వెంకట నారాయణ, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, పాలిఏకరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు తాతిరెడ్డి, గోపాల్‌రెడ్డి, యుగంధర్ రెడ్డి, ఓబులపతి, సుబ్బు, కుళ్లాయప్ప, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మర్తాడులో లబ్ధిదారులకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

ఎమ్మెల్యే వైవీఆర్ ఔదార్యం



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పామిడి: ఓ మహిళ అంత్యక్రియల కోసం రూ.10 వేల ఆర్థికసాయం అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి. గ్రామానికి చెందిన ఆచారి వసంతరాయుడి భార్య పద్మావతి (51) సోమవారం గుండెపోటుతో మృతి చెందింది. భార్య అంత్యక్రియలు చేసేందుకు భర్త ఇబ్బంది పడ్డాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వైవీఆర్, మృతురాలి అంత్యక్రియల నిమిత్తం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు శేషారెడ్డి, కొండారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి చేతులమీదుగా రూ.10 వేలు సాయం అందించారు.

ఆటోలో నుంచి జారిపడి వ్యక్తికి తీవ్ర గాయాలు

గుత్తి: పట్టణ శివారులోని అనంతపురం రోడ్డులో సోమవారం ప్రమాదవశాత్తూ ఆటోలో నుంచి శ్రీరాములు అనే వ్యక్తి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు.. కర్నూలు జిల్లా మద్దికెరకు చెందిన శ్రీరాములు వ్యక్తిగత పని మీద బస్సులో గుత్తికి వచ్చాడు. అనంతరం ఆయన ఆటోలో పామిడికి బయలుదేరాడు. అయితే గుత్తి పట్టణ శివారులో ఆటోలో వెనుక కూర్చున్న శ్రీరాములు అదుర్లకు జారి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో శ్రీరాములు తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు అతడిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

డీఏ ప్రకటనపై వైఎస్సార్‌టీఎఫ్ హర్షం

గుత్తి రూరల్: ఉద్యోగులు, ఉపాధ్యాయులకు దసరా కానుకగా ఒక డీఏ ఇస్తామని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటన చేయడంపై ఏపీ వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏపీ వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీధర్ గౌడ్, నాయకులు కంబగిరి రాముడు, కొలంబస్ బాబు విలేకరులతో మాట్లాడారు. ఏపీ ఎన్జీఓ 21వ రాష్ట్ర మహాసభలకు సీఎం జగన్ ప్రత్యేక అతిథిగా హాజరై ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వరాల జల్లు కురిపించారని చెప్పారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల జీతాలు, పీఎఫ్ రుణాలు, ఆర్జిత సెలవు నగదును కూడా త్వరలో ప్రభుత్వం చెల్లిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీఎఫ్ మండల నాయకులు ఓబులేసు, వెంకటరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మొబైల్ ఆధార్ క్యాంపులు

బుక్కరాయసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న మొబైల్ ఆధార్ క్యాంప్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ విజయ భాస్కర్ తెలిపారు. ఈనెల 22 నుంచి 25వ తేదీ వరకూ 3 రోజుల పాటు ఈ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈనెల 22, 23న చెదుల్ల, కేకే అగ్రహారం, 24, 25న రెడ్డిపల్లి, వెంకటాపురం సచివాలయాల్లో మొబైల్ ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు ఆధార్ అప్‌డేట్, కొత్త ఆధార్ కార్డులు, పేర్లు, చిరునామా మార్పు వంటివి చేసుకోవచ్చన్నారు.

పామిడి: పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డు, టీచర్స్ కాలనీ, గుప్తాకాలనీ సచివాలయాల్లో మంగళవారం నుంచి ఆధార్‌కార్డు క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ డి.ప్రభాకర్‌నాయక్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 25వ తేదీ వరకూ ఆధార్‌కార్డు అప్‌డేట్, మార్పులు, చేర్పులు చేయించుకోవచ్చని పేర్కొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

పుట్లూరు: సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎమ్మార్సీ వద్ద ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఎంటీఎస్ అమలు చేయడంతో పాటు ప్రతి నెల 1వ తేదీన జీతాలు అందించాలన్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. డీటీఈఓ ఆశ్వర్థరాయల్, ఎంఐఎస్ లక్ష్మి, సీఆర్‌పీలు వీరయ్య, జయచంద్ర, నారాయణస్వామి, లాజరయ్య, మెసేంజర్ శ్రీరాములు పాల్గొన్నారు.

రజకుల సమస్యలు పరిష్కరించాలి

పెద్దవడుగూరు: మండలంలోని రజకుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగమయ్య, జిల్లా అధ్యక్షుడు నాగప్ప కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెద్దవడుగూరులో రజకులకు గతంలో ఇంటి నివేశన స్థలాలు ఇచ్చారన్నారు. అయితే స్థలం మాత్రం చూపించలేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తహసీల్దార్ నాగభూషణ మాట్లాడుతూ.. అర్హులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణ పనుల పరిశీలన

గుత్తి: పట్టణంలోని జంగాల కాలనీ శివారులో నిర్మాణంలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌ను సోమవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు పరిశీలించారు. పనులను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగయ్య, ఏఈ సాయి, బిల్లు కలెక్టర్ చంద్ర పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల నిరసన

గుత్తి: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని పారిశుధ్య కార్మికులు డిమాండ్ చేశారు. సోమవారం పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు రామాంజనేయులు, నాగేంద్ర, మహేష్ ఆధ్వర్యంలో గాంధీ సర్కిల్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. కార్మికులను రెగ్యులర్ చేయాలనే డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ శ్రీనివాసులుకు అందజేశారు.

రేపటి నుంచి ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర

గుత్తి: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో ఈనెల 23 నుంచి 30వ తేదీ వరకూ ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర చేపట్టనుంది. సోమవారం ఎంఎస్ హైస్కూల్‌లో పోస్టర్లను ఎస్ఎఫ్ఐ నాయకులు విడుదల చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్, శివ నాయక్, నరేష్, చందు పాల్గొన్నారు.